అంటాడు.

అమ్మో, ముసలాయన చిట్టిబాబు న్నెన్ని కథలు చెప్పాడని! గలివర్ బ్రాబ్డిం ౦ నాగు దేశం వెళ్ళిన కథ చెప్పాడు. ఆ బా బా, వలభై దొంగలకథ చెప్పాడు. అని టికన్నా కాబూలీవాలా కథంటే చిట్టిబాబు చాలా ఇష్టం. వింటుంటే ఏడుపొస్తుంది. అయినా వినాలనే వుంటుంది.

రోజులు దొర్లిపోతున్నాయి. ట్టిబాబు యెదురింటి మీసాలాయనతో నే ం కట్టి మూడు మూపాలయింది.

ఒకరోజున ఉన్నట్టుండి ఆయ న్నాడు: "చూడు చిట్టిబాబూ! పై వారంనుం మనకు వండగ. యెందుకో తెలుసా? నకింకా చాలామంది స్నేహితులు రాబోతున్నా ం...."

ఎవరు వాళ్ళు? ఎందుకొస్తారు? న్నాళ్ళు వుంటారు? ఇలా చిట్టిబాబు కెన్నెనో ప్రశ్న లడగాలనే వుంది. కానీ అంతలో దీపం వెలిగింది.

మరునాటినుంచీ వేసవి సెలవులు ారంభ మయ్యాయి. చిట్టిబాబు వాళ్ళమ మ్మగారి ఊరికెళ్ళి వారం రోజులుండి న్నాడు. వచ్చి చూసేసరి కేమయింది? ఎదురింట్లో ఒక పిల్లల పటాలమే దిగేసింది.

జ్యోతి, ప్రసాద్, కిరణ్, కుమారి, చందన, రమ, ఆనంద్, రవి. ఖాసు యిలా చాలాపేర్లు వినిస్తున్నాయి.

ఊరినుంచీ తిరిగివచ్చిననాటి మధ్యాహ్నం మూడు గంటలప్పుడు చిట్టిబాబు తప్పటడు తారుతూ వెళ్లి యెదురింటి ప్రహరీ గేటుదగ్గర నిలుచున్నాడు. కాంపౌండు లోపల గున్న మామిడి చెట్టుకింద పిల్లలందరూ ఆడుకుంటు న్నారు. ఒకడు బూరా ఊదుతున్నాడు. ఇం కొకడు పిల్లిమొగ్గలు వేస్తున్నాడు. వేరొ కడు కొమ్మకు కట్టిన ఉయ్యాలలో ఊగుతు న్నాడు. అమ్మాయిలు కొంచెం దూరంలో బొమ్మరిళ్ళు కట్టుకుంటున్నారు.

"ఎవడో తొంగిచూస్తున్నాడు రోయ్" అన్నాడు కిరణ్.

"ముక్కు చూసారా? చిలక ముక్కులా లేదూ?" అన్నాడు ఆనంద్.

"వాణ్ని పట్టుకోవాలి. ముక్కు చితక గొట్టాలి. గోతంలోవేసి మూటకట్టాలి...." అంటూ ప్రారంభించాడు ప్రసాద్.

"పాపం, ఏడవడూ?" అంది చందన.

"ఇష్, ఊరుకో! ఇలాంటి వాళ్ళను లోపలికి రానీకూడదు. ఒరేయ్ ఆనంద్, కిరణ్ అందరూ రండిరా...." పిల్లలందరూ ప్రసాద్ పిలుపందుకుని, కళ్లు పెద్దవిచేసి, పిడికిళ్ళు బిగించి ఔడుకరుచుకుంటూ ముందు కురికారు.

చిట్టిబాబుకు మతిపోయినంత పనయింది. పరుగో పరుగు... పడుతూ లేస్తూవెళ్లి వాళ్ళ యింట్లో పడ్డాడు.

"ఏమిట్రా చిట్టిబాబూ! ఏమయింది?" అని ప్రశ్నించింది పార్వతమ్మ.

"ఎదురింటి కుర్రాళ్ళే అమ్మా! ఊరికేనే నాపై కొస్తోన్నారు...."

"అవును మరి! వాళ్ళందరూ ముసలా యన మనమలూ, మనమరాళ్ళూ. పెద్దపెద్ద పట్నాలనుంచీ వచ్చారు. కాన్వెంటుల్లో చదువుతారట! కారుల్లోనే తిరుగుతారట! వాళ్ళు నిన్ను తమతో చేరనిస్తారా? వద్దులే బాబూ, నువ్వావేపు వెళ్లనేవద్దు" అంది పార్వతమ్మ.

సరిగ్గా ఆ సమయానికి ఎదురింటి పిల్లలు




